ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 23.10.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రష్యా లో జరుగుతున్న 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్ తో ఈరోజు ద్వైపాక్షిక సమావేశం జరుపుతారు.
2. బొగ్గు రంగంలో పర్యావరణ సానుకూలత, ఉత్పాదనలో సమర్థత అతి ముఖ్యమని బొగ్గు, గనుల మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.
3. ఝార్ఖండ్ శాసన సభ ఎన్నికలకు ఝార్ఖండ్ ముక్తి మోర్చా, రాష్ట్రీయ జనతా దళ్ తమ అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేశాయి.
4. గోవాలో జరగనున్న భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం 55 వ సంచికకు ప్రతినిధుల రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది.

-------------------------------

**FUR. REV. FS BRIEFING - PM VISIT**: రష్యాలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్ ఈ రోజు ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రెండు దేశాల మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి ప్రాంతాల్లో గస్తీ ఏర్పాట్ల గురించి ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాముఖ్యత సంతరించుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చైనా

అధ్యక్షుడి మధ్య సమావేశం గత ఐదేళ్లలో తొలిసారిగా అధికారికంగా లాంఛనంగా జరుగుతున్న సమావేశం. నరేంద్ర మోడీ ఈరోజు బ్రిక్స్ సమావేశాలను ఉద్దేశించి కూడా ప్రసంగిస్తారు. రష్యా, ఇరాన్ అధ్యక్షులతో అంతకుముందు ద్వైపాక్షిక చర్చలు జరిపిన ప్రధానమంత్రి వివిధ అంశాలకు శాంతియుత పరిష్కారం అవసరమని యుద్ధం ఏ సమస్యకి పరిష్కారం కాదని చెప్పారు. ప్రధానమంత్రి ద్వైపాక్షిక సమావేశాల గురించి విలేకరులకు వివరిస్తూ విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రధానమంత్రి ఉక్రెయిన్ నాయకత్వంతో తాను జరిపిన చర్చల వివరాలను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కి తెలియచేశారని ఆ ప్రాంతంలో శాంతి పునఃస్థాపనకు భారత్ తన వంతు కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్న విషయాన్ని తెలియజేశారని చెప్పారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పేజే ష్కియన్ తో తన ద్వైపాక్షిక చర్చల్లో నరేంద్ర మోడీ పశ్చిమాసియాలో పరిస్థితి గురించి చర్చించారు. ప్రధానమంత్రి పౌరుల ప్రాణ నష్టం జరగకుండా కాపాడాలని పునరుద్ఘాటించారు. ఘర్షణ తగ్గించేందుకు చర్చలు దౌత్యం అవసరమని ఆయన అన్నారు ఆఫ్ఘనిస్తాన్ లో కూడా పరిస్థితి గురించి చర్చించిన ఇద్దరు నాయకులు అక్కడ శాంతి స్థిరత్వం ఉండేలా చూడాలని ఆఫ్ఘనిస్తాన్ ప్రజలకు మానవతా సహాయం కొనసాగించాలని అంగీకరించారు. ఇరాన్తో శతాబ్దాల నాటి నుంచి ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్ట పరచాలన్న కృత నిశ్చయాన్ని కూడా మోడీ ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. అంతర్జాతీయ రంగంలో భారత్ శాంతి పరిరక్షణ కి దోహదం చేసే దేశంగా ఒక ప్రముఖ పాత్ర పోషించేందుకు కజాన్ వేదికగా ఉందని ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నారు.

**NSD**

----------------------------

**GUTERRES - INDIA CHINA DE-ESCALATION**: భారత చైనా సరిహద్దుల మధ్య మోహరింపు తగ్గించాలన్న ఇటీవల ఒప్పందం నేపథ్యంలో రెండు దేశాల మధ్య ఇరుగు పొరుగు సత్సంబంధాలు నెలకొంటాయని యునైటెడ్ నేషన్స్ ఉన్నత కార్యదర్శి ఆంటోనియో గుటేరేస్ ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు సానుకూలమైన చర్చలు జరగడం పట్ల హర్షం ప్రకటిస్తూ ఆయన భారత్, చైనా దేశాల మధ్య పటిష్టమైన సంబంధాలు ఉండడం ముఖ్యమని చెప్పారు. యునైటెడ్ నేషన్స్ ఉన్నత కార్యదర్శి బ్రిక్స్ కు కూడా హాజరుకానున్నారు. అంతకుముందు మన విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ ఏర్పాట్లకు సంబంధించి భారత్, చైనా దేశాల మధ్య ఒక ఒప్పందం కుదిరిందని చెప్పారు. 2020లో ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మోహరింపు తగ్గించాలని ఈ ఒప్పందంలో పేర్కొన్నారు. ఈ ఒప్పందాన్ని చైనా కూడా సానుకూలంగా పరిగణిస్తుందని చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి చెప్పారు.

**NSD**

--------------------------

**REDDY-COAL REVIEW MEETING**: బొగ్గు రంగంలో ఉత్పాదన సమర్థత పెంచడం పర్యావరణ సానుకూలత ఉండేలా చూడడం అవసరమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి చెప్పారు. న్యూఢిల్లీలో బొగ్గు రంగంపై నిన్న అర్థవశ్యక సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన బొగ్గు ఉత్పత్తి పెంచేందుకు సృజనాత్మక సాంకేతిక పరిజ్ఞానాలు అవలంబించాలని పర్యావరణం పై

దుష్ప్రభావం కనీస స్థాయిలో ఉండేలాగా చూడాలని చెప్పారు. పర్యావరణం పట్ల ముఖ్యంగా ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి భాగస్వాములు అందరూ కూడా బాధ్యతయుతమైన గనుల తవ్వకం పద్ధతులు పాటించాలని, అడవుల నరికివేత జరిగిన చోట వేరుగా పరిహారంగా అడవుల పెంపకం చేపట్టాలని బొగ్గు గనుల తవ్వకం నిలుపుచేసిన భూములను తిరిగి పునరుద్ధరించాలని ఆయన చెప్పారు గని కార్మికుల కుటుంబాల సంక్షేమం ముఖ్యమని చెప్తూ కేంద్ర మంత్రి గని కార్మికుల భద్రతను కచ్చితంగా పాటించి వారికి ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని చెప్పారు సామాజిక బాధ్యత భద్రత అనే సంస్కృతిని భాగస్వాములు అందరూ పాటిస్తూ స్థానిక సమాజానికి తోడ్పడే విధంగా కార్పొరేట్ సామాజిక బాధ్యత పథకాలు అమలు చేయాలని చెప్పారు. బొగ్గు రంగంలో ప్రస్తుత ప్రాజెక్టులు భవిష్య వ్యూహాల గురించి చర్చించేందుకు ఈ సమీక్ష జరిగింది.

**NSD**

---------------------------

**JHARKHAND – ELECTION**: ఝార్ఖండ్ శాసనసభ ఎన్నికల్లో జార్ఖండ్ ముక్తి మోర్చా రాష్ట్రీయ జనతా తమ అభ్యర్థుల మొదటి జాబితాను విడుదల చేసింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా 35 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించగా ఆర్జెడి ఆరుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా కార్యనిర్వాహ అధ్యక్షుడు ముఖ్యమంత్రి హేమంత్ సురేన్ బార్హట్ స్థానం నుంచి పోటీ చేస్తుండగా స్పీకర్ రవీంద్రనాథ్ మహతో కి నాలా స్థానం ఇచ్చారు. కల్పన సోరన్ గండే స్థానం నుంచి పోటీ చేస్తారు రాష్ట్రీయ జనతా దళ్ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్ కుమార్ సింగ్

యాదవ్ కు హుస్సేనాబాద్ నియోజకవర్గంలో టికెట్ లభించగా మాజీ మంత్రి సురేష్ పాశ్వాన్ దేవ్గడిలో పోటీ చేస్తారు. ఇండీ  కూటమి సీట్ల పంపకం ఫార్ములా మేరకు జార్ఖండ్ ముక్తి మోర్చా కాంగ్రెస్ పార్టీలకు 70 స్థానాలు ఇవ్వగా రాష్ట్రీయ జనతా సిపిఎంకి 11 స్థానాలు లభించాయి.  కాంగ్రెస్ పార్టీ 21 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించింది జార్ఖండ్లో నవంబర్ 13 20 తేదీల్లో రెండు విడతల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి.

**NSD**

------------------------------

**DELHI GOVT POLLUTION**: ఢిల్లీ దేశ రాజధాని ప్రాంతంలో వాయు నాణ్యత తగ్గిపోవడం పట్ల ఆందోళన చెందిన ఢిల్లీ ప్రభుత్వం హర్యానా, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి డీజిల్ బస్సులు దేశ రాజధానికి ప్రయాణించకుండా నిషేధించే విషయం పరిశీలించాలని ఆ రాష్ట్రాల ప్రభుత్వాలను కోరింది. ఈ రాష్ట్రాల రవాణా మంత్రులకు ఈ మేరకు లేఖ రాస్తూ ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ డీజిల్ బస్సుల వల్ల హానికరమైన కాలుష్యకర పదార్థాలు అత్యధికంగా వ్యాప్తి చెందుతాయని, దీనివల్ల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. రోడ్డుమీద ఎర్ర లైట్ ఉన్న సందర్భాల్లో రెడ్ లైట్ ఆన్ గాడి ఆఫ్ అనే కార్యక్రమం కింద పౌరులు తమ వాహనాలను స్విచ్ ఆఫ్ చేయాలని కూడా ఢిల్లీ ప్రభుత్వం కోరింది. ఇది ఇలా ఉండగా రాజధాని ప్రాంతాల్లో కాలుష్య వాయు నాణ్యత సూచి 300 దాటిపోయింది. ఈ నేపథ్యంలో గ్రేడెడ్ రెస్పాన్స్ కార్యాచరణ ప్రణాళిక కిలో రెండవ దశ కింద 11 సూత్రాల కార్యాచరణ ప్రణాళికను

ప్రాంతంలో నిన్నటి నుంచి అమలు చేస్తున్నారు.

**NSD**

---------------------------

**GUJARAT - AMIT SHAH**: శాసనసభలు చట్టాలను రూపొందించడంలో మరింత స్పష్టత ఉండేలా చూడాలని దీనివల్ల న్యాయవ్యవస్థ చట్టాల రూపకల్పనలో జోక్యం చేసుకోవడం, భాష్యం చెప్పవలసిన అవసరం తగ్గుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. గుజరాత్ శాసనసభ్యులకు గాంధీనగర్లో నిర్వహించిన లెజిస్లేటివ్ డ్రాఫ్టింగ్ వర్క్ షాప్ లో మాట్లాడుతూ ఆయన... డ్రాఫ్టింగ్ లో అస్పష్టత ఉన్నంత వరకు న్యాయవ్యవస్థ చట్టాలను తన సొంతంగా విశ్లేషించడం అనేది కొనసాగుతుందని చెప్పారు. లోప రహితమైన చట్టాల వల్ల వాటి అమలు తేలికగా జరగడమే కాక ప్రజాస్వామ్య వ్యవస్థలో పరివర్తన సాధ్యపడుతుందని అమిత్ షా అన్నారు. శాసనసభ్యులు లెజిస్లేటివ్ డ్రాఫ్టింగ్ లో సరైన శిక్షణ పొందాలని భవిష్యత్తులో చట్టాలలో స్పష్టత తర్కం ఆచరణ యోగ్యమైన అంశాలను చేర్చడంలో నైపుణ్యం సాధించాలని పిలుపునిచ్చారు.

**NSD**

---------------------------

**IFFI - DELEGATE REGISTRATION**: గోవాలో జరగనున్న భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం 2024 కు ప్రతినిధుల పేర్ల నమోదు ప్రారంభమైంది ఈ ఏడాది నవంబర్ 20 నుంచి 28వ తేదీ వరకు గోవాలో అంతర్జాతీయ చలనచిత్రం 55వ సంచిక జరగనుంది. https://my.iffigoa.org/ అనే వెబ్సైట్లో తమ పేర్లు నమోదు చేసుకోవచ్చు. చలనచిత్ర రంగానికి చెందినవారు 1180 రూపాయలు

ఫీజు చెల్లించవలసి ఉండగా విద్యార్థులకు మాత్రం రోజుకి నాలుగు టికెట్ల వరకు ఉచితంగా ప్రవేశం లభిస్తుంది.

**NSD**

--------------------

**2026 COMMONWEALTH GAMES**: 2026 కామన్వెల్త్ క్రీడల నుంచి అనేక క్రీడలను తొలగిస్తున్నట్లు క్రీడల నిర్వాహకులు ప్రకటించారు హాకీ బ్యాడ్మింటన్ రెజ్లింగ్ క్రికెట్ స్క్వాష్ షూటింగ్ పోటీలను ఈ క్రీడల నుంచి తొలగిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు కేవలం పది క్రీడల్లో పోటీలు జరగనున్నట్లు వెల్లడించారు.

**NSD**

------------------------

**REV. IND NZ TEST**: భారత న్యూ జీ ల్యాండ్ జట్ల మధ్య రెండో క్రికెట్ టెస్ట్ మ్యాచ్ పూణే లోని మహారాష్ట్ర క్రికెట్ స్తదిఉమ్లొ రేపు ప్రారంభమౌతుంది. మొదటి టెస్ట్ లో పరాజయం పాలైన భారత జట్టు రెండో టెస్ట్ లో విజయం సాధించాలని ఆశిస్తోంది.

**NSD**

--------------------------

**SHUKLA :: ANJALI MP-II**
**23.10.2024**
**FUR. REV. FS BRIEFING - PM VISIT**

Prime Minister Narendra Modi will hold bilateral talks with Chinese President Xi Jinping on the sidelines of the BRICS summit in Kazan, Russia today. The meeting assumes significance in the backdrop of the two countries arriving at an agreement on patrolling arrangements in areas along the Line of Actual Control. The meeting between Prime Minister Modi

and Chinese President will be the first structured meeting in last five years. Mr. Modi will also address BRICS sessions. Mr. Modi also held bilateral talks with Presidents of Russia and Iran wherein he stressed the need for peaceful resolution of issues and said that war does not bring solutions. In his meeting with Mr. Putin, Mr. Modi asserted that India is ready to assist in bringing a peaceful resolution to the Russia - Ukraine conflict. Foreign Secretary Vikram Misri informed media persons that Prime Minister Modi briefed President Putin about his engagements with the Ukrainian leadership and noted that India stood ready to contribute in bringing peace to the region. Mr. Modi and Iran President Masoud Pezeshkian also met on the sidelines of the BRICS Summit and discussed the situation in West Asia. Foreign Secretary Vikram Misri informed the media that Mr. Modi expressed his deep concern over the escalating conflict and reiterated India's call for the protection of civilians. He also underlined the need for dialogue and diplomacy to de-escalate tensions. Mr. Misri elaborated that the two leaders also held discussion on Afghanistan and underscored the importance of maintaining peace and stability in the region along with continuing humanitarian assistance to the people of Afghanistan.

**(S/B Vikram Misri)**

Mr.Modi also reaffirmed India's commitment to deepening the age-old bilateral ties with Iran. Foreign Secretary Vikram Misri said, the two leaders also held discussions on key areas of cooperation including on the Chabahar Port and the International North-South Transport Corridor.

**(S/B Vikram Misri)**

Our Correspondent reports from Kazan that India is emerging as as a peace maker in the international arena.

**<><>NASEEM NAQVI/KAZAN/MAIL/0547**

**SHUKLA MP-II**

**23.10.2024**

**GUTERRES - INDIA CHINA DE-ESCALATION**

United Nations Secretary-General Antonio Guterres has expressed hope that "good neighbourly relations" between India and China will be strengthened following their recent agreement on border de-escalation. During the daily UN briefing, Guterres welcomed any positive engagement between the two nations, emphasizing the importance of enhancing their

relationship.

Guterres is also set to attend the BRICS summit.

Earlier on Monday, India's Foreign Secretary Vikram Misri announced that an agreement had been reached regarding patrolling arrangements along the Line of Actual Control (LAC) in the India-China border areas. This agreement aims to facilitate disengagement and resolve the issues that arose in these areas in 2020. China's Foreign Ministry spokesperson Lin Jian confirmed that China views the agreement favorably.

CB/**SUDHIR/IANS/0345**

**SHUKLA** **MP-I**

**23.10.2024**

**REDDY-COAL REVIEW MEETING**

Union Coal Minister G. Kishan Reddy has emphasized the importance of production efficiency and environmental stewardship in the coal sector. Chairing the Half-Yearly Review Meeting on the coal sector in New Delhi, the Minister highlighted the need to embrace innovative technologies to enhance coal production while minimizing environmental impact. Mr. Reddy expressed deep concern for the environment and urged all stakeholders to prioritize responsible mining practices, including the implementation of accredited compensatory afforestation initiatives and effective reclamation of de-coaled lands. Expressing concern about the families of mine workers, the union minister underscored the importance of safety for mineworkers through rigorous enforcement of safety protocols and training programs. He urged the stakeholders to foster a culture of safety and social responsibility, reinforcing the need for proactive corporate social responsibility (CSR) initiatives that engage and uplift local communities. The primary focus of the meeting was to assess the progress of ongoing projects, discuss future strategies, and enhance the coal sector's growth trajectory.

**CB/PRIYA/ANAND/0435**

**SHUKLA :: AARTI** **MP-I**

**23.10.2024**

**JHARKHAND - ELECTION**

Jharkhand Mukti Morcha (JMM) and Rashtriya Janta Dal (RJD) have released the first list of candidates for Jharkhand Assembly Elections. JMM has released the name of 35 candidates, while RJD has released name of

six candidates.

Chief Minister and Executive President of JMM Hemant Soren will contest from Barhet seat while Speaker Rabindra Nath Mahto has been given ticket from Nala constituency. Kalpana Soren will fight from Gandey seat.

On the other hand, State RJD Chief Sanjay Kumar Singh Yadav has been given ticket from Hussainabad constituency and Former Minister Suresh Paswan will contest from Deoghar seat. This time the Party has not given ticket to Satyanand Bhokta, who is minister in Hemant Soren cabinet. The RJD has given ticket to his daughter-in-Law from Chatra constituency. In seat sharing formula of I.N.D.I.A block, 70 seats were given to Jharkhand Mukti Morcha and Congress, while 11 seats were given to RJD and CPI-M. Congress has released the name of 21 candidates. The CPI-ML has not yet officially released the name of party candidates.

Assembly elections in Jharkhand are being held in two phases. The first phase of polling will take place on 13th November, while the second phase is on 20th November. Counting of votes will be taken up on 23rd November.

**KK LAL, RANCHI, MAIL/0626**

**IFFI - DELEGATE REGISTRATION**

Delegate registration for International Film Festival of India (IFFI) 2024 has begun. The 55th IFFI will be held in Goa from 20th to 28th November this year. Film enthusiasts can log on to https://my.iffigoa.org/ to register their names. While film professionals and cine enthusiasts can register themselves by paying a fee of one thousand and 180 rupees, students get free access to panels and screenings with an allowance of 4 tickets per day. Interested delegates can create a 'My-IFFI' account https://my.iffigoa.org/ to access a personalized dashboard, where they can book tickets and check festival schedules. In case of any queries, one can send an email to registration@iffigoa.org.

55th IFFI will offer world class movies across 16 curated segments, be it heartwarming dramas, thrilling documentaries or innovative short films. IFFI will also offer workshops and master classes by legendary filmmakers and industry professionals apart from 'Film Bazaar', 'Creative Minds of Tomorrow' and 'Cine Mela' making the International Film Festival of India a 'One Stop Shop' for budding talent and everything Films.

Founded in 1952, the International Film Festival of India (IFFI) stands as one of Asia's premier film festivals. IFFI is organized annually by the National

Film Development Corporation and Ministry of Information and Broadcasting in collaboration with the Government of Goa.

**2026 COMMONWEALTH GAMES**: The organisers of 2026 Commonwealth Games, has decided to remove several prominent sports like hockey, badminton, wrestling, cricket, squash and shooting from the event. In a statement, the organisers announced that the next edition of the Games will include only 10 sports, striking a balance between ensuring the event has a multi-sport feel and the need to manage financial and operational risk. The 23rd edition of the Commonwealth Games will take place in Glasgow, Scotland from 23rd of July to 2nd of August in 2026, across four venues. Around 3,000 athletes from 74 Commonwealth nations and territories, including India, will compete in the Games.

**REV. IND NZ TEST**: n Cricket, the second test match between India and New Zealand will begin tomorrow at Maharashtra Cricket Association Stadium in Pune from 9:30 **AM** IST. Rohit Sharma led India will try to make a comeback in the series, after they lost the first test at Bengaluru. The hosts are currently trailing the three-match series with 1-nil.

For India, all-rounder Washington Sundar has been added to the squad for remainder of the series. While for New Zealand, former skipper Kane Williamson will also miss the second Test as he continues his rehabilitation from a groin strain.

## DELHI GOVT POLLUTION

Amid the deteriorating air quality in Delhi and the NCR region, the Delhi Government has urged the Haryana, Uttar Pradesh, and Rajasthan governments to consider banning the entry of diesel buses from their respective states into the national capital. Delhi Environment Minister Gopal Rai today wrote to the transport ministers of these states, highlighting that diesel buses emit a considerable amount of harmful pollutants, which can cause respiratory diseases and other health issues. The city government has also appealed to citizens to turn off their vehicles on the road when the red light is on under the "Red Light On, Gaadi Off" program. Meanwhile, the Air Quality Index in the National Capital Region has spiked past 300.
In view of this, an 11-point action plan under Stage 2 of the Graded

Response Action Plan (GRAP) has been invoked across the National Capital Region from today. The decision was made during the meeting of the sub-committee of the Commission for Air Quality Management in NCR and Adjoining Areas in New Delhi. The committee has urged citizens to avoid dust-generating construction activities from October to January. It has also asked for the avoidance of open burning of solid waste and biomass.

Furthermore, mechanical vacuum sweeping and water sprinkling will be carried out on identified roads in Delhi-NCR on a daily basis. Focused and targeted action for the abatement of air pollution in all identified hotspots will also be undertaken. The agencies will ensure synchronization of traffic movement and deploy adequate personnel at congestion points for the smooth flow of traffic. Besides, the committee has also called for increasing the frequency of services for CNG and electric buses and urged citizens to use public transport.

**GUJARAT - AMIT SHAH**

Union Home Minister Amit Shah stressed the importance of legislative clarity in drafting laws to minimize the scope for judicial interference. Addressing the legislators of the Gujarat Assembly at a legislative drafting workshop in Gandhinagar, Mr. Shah said that the more grey areas there are in drafting, the greater the scope for judicial interpretation. He said that clear and flawless legislation not only aids in its implementation but also helps bring transformation to the democratic system. He urged the members of the House to undergo training in legislative drafting to enhance the clarity, logic, and practicality of future legislation. Gujarat Chief Minister Bhupendra Patel and Speaker of the Gujarat Assembly Shankar Chaudhary were also present on the occasion.